కత్తితో బెదిరించి.. సెల్‌ఫోన్లు అపహరణ

ఇద్దరు నిందితులు అరెస్టు

అబిడ్స్, నవంబర్ 13: వేర్వేరు ప్రాంతాల్లో కత్తితో బెదిరించి, పొడిచి సెల్‌ఫోన్లను ఎత్తుకెళ్లిన ఇద్దరు దుండగులను అబిడ్స్, ఖైరతాబా ద్ పోలీసులు అరెస్టు చేసి రిమాం డ్‌కు తరలించారు. ఘటన జరిగిన పన్నెండు గంటల వ్యవధిలోనే నిందితులను పట్టుకు న్నారు. బుధవారం అబిడ్స్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అబిడ్స్, సైఫాబాద్ ఏసీపీలు చంద్రశేఖర్, సంజయ్ కుమార్‌లు కేసు వివరాలను వెల్లడిం చారు. మంగళవారం తెల్లవారు జామున నాలుగున్నర గంటల ప్రాంతంలో ఇద్దరు ద్విచక్ర వాహనంపై గన్‌ఫౌండ్రీలోని అపార్ట్ మెంట్‌లోకి వచ్చి.. వాచ్‌మన్ కరన్ దమా య్‌ను కత్తితో బెదిరించి అతడి సెల్‌ఫోన్‌ను

సమావేశంలో కేసు వివరాలు వెల్లడిస్తున్న అబిడ్స్, సైఫాబాద్ ఏసీపీలు చంద్రశేఖర్, సంజయ్ కుమార్

లాక్కుని పారిపో యారు. అనంతరం ఆ ఇద్దరు దుండగులు నెక్లెస్ రోడ్‌లోని ఐమాక్స్ థియేటర్ ప్రాంతంలో పెంపుడు కుక్కతో వాకింగ్ చేస్తున్న న్యాయవాది కల్యాణ్‌ను సెల్ ఫోన్ అడగగా.. ఇవ్వకుండా ప్రతిఘటిం చాడు. దీంతో వారు కత్తితో న్యాయవాదిని రెండు చోట్ల పొడిచి కిందపడగానే అతని సెల్ ఫోన్‌ను లాక్కుని పరారయ్యారు. దీంతో బాధి తులు ఆయా పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసులు నమోదు చేసు కుని దర్యాప్తు చేపట్టారు. సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాంష్ యాదవ్, అదనపు డీసీపీ ఆనంద్‌లు కేసును ఛేదించేందుకు అబిడ్స్, ఖైరతాబాద్ డీఐలు నరసింహా, సైదులతో కూడిన రెండు బృందాలను ఏర్పాటు చేశారు. వారు దర్యాప్తు చేపట్టి ఒకరిని ముషీరాబాద్, మరొకరిని బండ్లగూడ ప్రాంతంలో అదుపులోకి తీసు కుని.. వారి నుంచి కత్తి, ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిపై పాత కేసులు ఉన్నట్లు తేలిందని పోలీ సులు తెలిపారు.

బర్కత్‌పురలో వర్షపునీటి పైప్‌లైన్ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ కన్నె ఉమారమేశ్‌యాదవ్

రూ.47లక్షలతో వర్షపునీటి పైప్‌లైన్ పనులు ప్రారంభం

అంబర్‌పేట, నవంబర్ 13: కాచిగూడ డివిజన్, బర్కత్‌పుర తెలంగాణ యువతి మండలి వద్ద మెయిన్‌రోడ్డుపై రూ.47లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేయనున్న వర్షపునీటి పైప్‌లైన్ పనులను స్థానిక కార్పొ రేటర్ కన్నె ఉమారమేశ్‌యాదవ్‌తో కలసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ బుధవారం ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ.. ప్రస్తుతం ప్రారంభించిన పను లను తొందరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బం దులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్ర మంలో జీహెచ్ఎంసీ ఏఈ చంద్రశేఖర్, నరేశ్, బీఆర్ఎస్ నాయకులు భీష్మాదేవ్, బాబ్జీ, బాబు, బీజేపీ నాయకులు కృష్ణకు మార్, సుభాష్‌పటేల్, అర్వింద్, క్షీర్‌సాగర్, బల్వీర్, హజారీ బాబు, మల్లికార్జున్, ఆర్.సంతోశ్, చందు, పంకజ్, భీంరాజ్, రవి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురునానక్ దేవ్‌జీ జయంతి వేడుకలు

అష్టల్‌గంజ్ అశోక్ బజార్ గురుద్వారా నుంచి బయలు నగర్ కీర్తన్ ర్యాలీ

సుల్తాన్‌బజార్,నవంబర్ 13: గురునానక్ దేవ్‌జీ 555వ జయంతి వేడుకల్లో భాగంగా నగర్ కీర్తన్ ర్యాలీని బుధవారం ఘనంగా నిర్వహించారు. అష్ట ల్‌గంజ్ అశోక్ బజార్ గురుద్వా రా గురుసింగ్ సభ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కా ర్యక్రమంలో వేలాది మంది సిక్కు సోదరులు, సోదరీమణులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పవిత్ర ఊరేగింపు ర్యాలీలో సిక్కు సోదరులు గట్కా విన్యా సాలను నిర్వహించడంతో ప్రతి ఒక్కరిని ఆకట్టుకు న్నాయి. ఈ ర్యాలీ అష్టల్‌గంజ్ అశోక్‌బజార్ గురు ద్వారా గురు సింగ్ సభ వద్ద ప్రారంభమై అష్టల్ గంజ్, సిద్ధంబర్ బజార్, మోజాంజాహి మార్కెట్ చౌరస్తా, జాంబాగ్, పుత్లీబౌలి, సెంట్రల్ గురుద్వారా మీదుగా అశోక్‌బజార్ గురుద్వారా గురుసింగ్ సభకు చేరుకుంది. ఈ ర్యాలీ సాగిన ప్రాంతంలో పూర్తిగా ఆధ్యాత్మిక వాతా వరణం వెల్లివిరిసింది. ఈ సంద ర్భంగా గురు ద్వారా గురు సింగ్ సభ అధ్యక్షుడు సతీందర్ సింగ్ బగ్గా, ఉపాధ్యక్షుడు ఉస్ జస్పాల్ సింగ్, జోగిందర్ సింగ్ ముఖ్రాల్‌లు మా ట్లా డుతూ మాట్లాడుతూ.. ర్యాలీలో నగరంతో పాటు పంజా బ్‌కు చెందిన సిక్కు సోదరులతో గట్కా విన్యాసాలను నిర్వహించామని తెలిపారు. ఈ నెల 15న నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో విశాల్ దివాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నగరం నుంచే కాకుండా శివారు ప్రాంతాల నుంచి సుమారు 30 వేల మంది సిక్కు సోదరులు, సోదరీ మణులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హిస్తారని అన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలు గకుండా పటిష్ట చర్యలు చేపట్టడంతోపాటు లంగర్ కార్య క్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు వారు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

గోషామహల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత ఆనంద్‌కుమార్ గౌడ్

జాంబాగ్ డివిజన్‌లో వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి పర్యటించి.. వివరాలు తెలుసుకుంటున్న బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్‌కుమార్ గౌడ్

అబిడ్స్, నవంబర్ 13: ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు పాటు పడాలని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నా యకుడు ఆనంద్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం జాంబాగ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆయన వాటర్ వర్క్స్ హిందీనగర్ మేనేజర్ శేఖర్‌తో కలిసి పర్యటించారు. స్థానికులు గత కొన్ని రోజులుగా సీవరేజ్ సమస్య, పొల్యూషన్ వాటర్, లో ప్రెషర్ సమస్య ఉందని ఫిర్యాదు చేశారు. సమస్యలు విన్న మేనేజర్ శేఖర్ వెంటనే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలుపడంతో ఆనంద్ కుమార్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. గోషామహల్ నియోజకవర్గంలో ఏ విధమైన సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, అధికారులతో మాట్లాడి సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బీఆర్ఎస్ ప్రభు త్వ హయాంలో అన్ని పనులు సకాలంలో జరిగేవని, కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చిన తరువాత ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసు లు విజయ్ ముదిరాజ్, సంజయ్, అహ్మద్, మహేశ్ గౌడ్, నరేవ్, జై, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన కుస్తీ యోధుడికి సన్మానం

జాతీయ స్థాయి సీనియర్ కుస్తీ పోటీల కోసం ఎంపికైన కుస్తీ యోధు డు కట్ట మణిశంక ర్‌ను బుధవారం సంఘ సేవ కులు, గోల్కొండ జగదాంబిక ఎల్లమ్మ ఆలయ సలహా దారు సిరుగుమల్లె రాజువస్తాద్ సన్మా నించారు. నగరంలో జరిగిన కుస్తీ పోటీ ల్లో నగర, రాష్ట్ర స్థాయిల్లో 82 కేజీల విభాగంలో బంగారు పతకాలను సాధించిన మణిశంకర్ డిసెంబర్ 6 నుంచి బెంగుళూరులో జరగనున్న సీని యర్ కుస్తీ పోటీలకు అర్హత సాధించడం అభినందనీయమని రాజువస్తాద్ అన్నారు. కార్వాన్ సబ్జిమండి వీరాభిమన్యు వ్యాయామశాలలో శిక్షణ పొందుతున్న మణిశంకర్ తండ్రి కట్టలింగంను కూడా రాజువస్తా ద్ సన్మానించారు. జాతీయ స్థాయిలో కూడా గెలిచి రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని రాజు వస్తాద్ ఆశీర్వదించారు.

– మెహిదీపట్నం

వీధి దీపాల ఏర్పాటు

మల్లేపల్లి డివిజన్‌లోని ఆగాపురా లో త్వరలో జరగనున్న ఉర్సు ఉత్సవాల కోసం జీహెచ్ఎంసీ వీధి దీపాల విభాగం అధికా రులు బుధవారం వీధి దీపాలను ఏర్పాటు చేశారు. నాం పల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజిద్ హుస్సేన్ ఆదేశాలతో మల్లేపల్లి ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి జాఫర్‌ఖాన్ ఈ పను లను పర్యవేక్షించారు.

– మెహిదీపట్నం నవంబర్ 13

ఎంబీఏ (టీఎం), ఎంబీఏ (ఈవినింగ్) ప్రవేశాల గడువు పొడిగింపు

ఉస్మానియా యూనివర్సిటీ, నవం బర్ 13: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్ మెంట్), ఎంబీఏ (ఈవినింగ్) కోర్సుల్లో ప్రవేశాలకు గడువును పొడ గించినట్టు ఓయూ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మి షన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఐ.పాండురం గారెడ్డి తెలిపారు. ఓయూ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం సెమిస్టర్ విధా నంలో అందజేసే ఈ కోర్సుల్లో చేరేం దుకు ప్రవేశ పరీక్షకు హాజరవ్వాల్సి ఉంటుందని, పరీక్షకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు చెప్పారు. తమ వెబ్ సైట్ నుంచి దరఖాస్తు ఫారాలను డౌన్ లోడ్ చేసుకొని, పూర్తిగా నింపి, రూ.500 అపరాధ రుసుముతో సహా నియమిత రుసుమును ఈనెల 22వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామ న్నారు. పరీక్షను ఈ నెల 24వ తేదీన నిర్వహిస్తామని తెలిపారు. పై రెండు కోర్సులూ ఈవినింగ్ కోర్సులేనని చెప్పారు. ఈ కోర్సుల వ్యవధి రెండేళ్లని పేర్కొన్నారు. టీఎస్ ఐసెట్-2024లో అర్హత సాధించినవారు పరీక్ష రాయా ల్సిన అవసరం లేదని, వారు దర ఖాస్తు సమర్పించి, నేరుగా కౌన్సిలిం గ్‌కు హాజరుకావచ్చని వివరించారు. ఈ రెండు కోర్సులకూ డిగ్రీ పూర్తి చేసి రెండేళ్లు ఎగ్జిక్యూటివ్ కేడర్‌లో విధులు నిర్వర్తించిన అనుభవం ఉండడం తప్పనిసరి అని చెప్పారు.

ఎంపీఈడీ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, నవం బర్ 13: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంపీఈడీ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీఈడీ మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును ఈనెల 18వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసు ముతో 20వ తేదీ వరకు చెల్లించవచ్చ న్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్టు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్ల డిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసు కోవచ్చని సూచించారు.

15 నుంచి అయ్యప్పస్వాములకు అన్నదానం

అత్తాపూర్‌లో ఈ నెల 15 నుంచి అయ్యప్ప మాలధారుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ముద్దగౌని భాస్కర్‌గౌడ్, మల్లికార్జున్ గౌడ్ గురుస్వామిలు తెలి పారు. ఈ మేరకు బుధవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌తో అన్నదానంకు సంబం ధించిన పోస్టర్‌ను ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో మామిడి రవికుమార్ గౌడ్, గురు స్వాములు కారింగుల గోపిగౌడ్, దండోతికార్ సంతోష్ కుమార్, ఎం.రవీందర్‌గౌడ్, ఎం.మధు బాబు, లింగప్ప, భీమేశ్వర్, అనురాగ్‌గౌడ్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, నవంబర్ 15

గుమ్మడి గోపాలకృష్ణకు పురస్కారం..

ఎ.ఆర్ కృష్ణ-దుగ్గిరాల పురస్కారాన్ని ప్రఖ్యాత రంగస్థల నటులు గుమ్మడి గోపాలకృష్ణకు ప్రదానం చేసి సత్కరిస్తున్న వక్తలు

తెలుగు యూనివర్సిటీ, నవంబర్ 13: పద్మభూషణ్ ఎ.ఆర్ కృష్ణ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో నాంపల్లిలోని పొట్టి శ్రీరా ములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియం లో బుధవారం ఎ.ఆర్ కృష్ణ జయంతి వేడు కలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ.ఆర్ కృష్ణ-దుగ్గిరాల పురస్కారాన్ని ఏపీ నాటక అకాడమీ చైర్మన్, పద్యనాటక రంగ నిపుణు లు గుమ్మడి గోపాలకృష్ణకు ప్రదానం చేసి సత్కరించారు. ప్రముఖ సాహితీవేత్త బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి రమణాచారి, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆళ్ళ శ్రీనివాస్‌రెడ్డి, ఆచార్య డాక్టర్ డి.ఎస్.ఎన్ మూర్తి, సీనియర్ జర్నలిస్టులు భగీరథ, డాక్టర్ మహ్మద్ రఫీ, సంఘ సేవకులు వంశీరామరాజు, తడక మళ్ళ రాంచందర్‌రావు పాల్గొని నాటకరంగా నికి గుమ్మడి గోపాలకృష్ణ చేసిన కృషిని ప్రశం సించారు. ముందుగా సిరిమువ్వ కల్చరల్ ని ర్వహణలో నాటక రచయిత మంజునాథ ర చించి, దర్శకత్వం వహించిన థింక్.... నాటికను పలువురు నటీనటులు ప్రదర్శించి నాటక ప్రియుల ప్రశంసలు అందుకున్నారు.

కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలి

కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ స్పెషల్ సెల్ కమిటీ కార్యదర్శి సీహెచ్ పంచాక్షరి అన్నారు. బుధవారం హైకోర్టులో ఉన్న కార్యాలయం ఆవరణలో హైదరాబాద్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు పి.రామారావు..పంచాక్షరిని కలిసి కార్వాన్, నాంపల్లి నియోజకవర్గాల్లో చేపడుతున్న కార్మిక సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కళా ర్చన, సరోజ భాస్కర్, ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.– మెహిదీపట్నం, నవంబర్ 13

నూతన ఫిష్ స్టాల్స్ ఏర్పాటుకు చర్యలు

బెంగళూరులోని ఫిష్ మార్కెట్‌ను పరిశీలిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఫిష రీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్

అబిడ్స్, నవంబర్ 13 : హైదరా బాద్‌లో నూతన ఫిష్ స్టాల్స్ ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటున్నట్లు తె లంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ పేర్కొ న్నారు. చేపల పెంపకం, విక్రయాల ను అధ్యయనం చేసేందుకు కర్నాటక రాష్ట్రంలోని బెంగళూరు పట్టణంలో ఆయన కర్నాటక ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మాల నారాయణరావు, అధి కారులతో కలిసి అక్కడి చేపల మార్కె ట్‌లోని స్టాళ్లను సందర్శించి విక్రయా లు, నిల్వచేసే విధానాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా మెట్టు సాయి కుమార్ మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మత్స్య సంపదను పెంచేం దుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్ర త్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో మత్స్యకా రులకు లభ్దిచేకూర్చే ప్రతి విధానాన్ని అధ్యయనం చేసి మంచి ప్రణాళికను తెలంగాణ రాష్ట్రంలో అమలు పర్చేం దుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. కర్నాటక రాష్ట్రం లో మత్స్య శాఖ ఇచ్చే రాయితీ గురిం చి పూర్తి వివరాలను అడిగి తెలుసుకు న్నామని, సీఎం రేవంత్ రెడ్డికి అన్ని వివరాలను పంపి మత్స్య కార్మికుల కోసం మంచి ప్లాన్‌ను అమలులోకి తీసుకువస్తామన్నారు.

18 వరకు డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫీజు చెల్లించాలి

హిమాయత్‌నగర్,నవంబర్13: డిగ్రీ మొదటి సంవత్సరం ఫస్ట్ సెమిస్టర్ పరీక్ష ఫీజును ఈ నెల 18వరకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా చెల్లించాలని బాబూ జగ్జీవన్ రామ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.పరీక్ష ఫీజును క్యూ ఆర్ కోడ్,ఆన్‌లైన్, నేరుగా గాని చెల్లించుకునే అవకాశం ఉందన్నారు.రూ. 500 అపరాధ రుసుముతో ఈ నెల 21 వరకు చెల్లిం చవచ్చని తెలిపారు.

హోటళ్లలో పరిశుభ్రత పాటించకుంటే కఠిన చర్యలు

మేయర్ గద్వాల్ విజయలక్ష్మి.. పలు హోటళ్లలో ఆకస్మిక తనిఖీ

సిటీబ్యూరో, నవంబరు 13 (నమస్తే తెలంగాణ) : గ్రేటర్ ప్రజలకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఆహార పదార్థాలు అందించేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నామని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. బుధవారం సాయంత్రం మేయర్.. లక్డీ కపూల్‌లోని మొఘల్ రెస్టారెంట్, మాసబ్‌ట్యాంక్‌లోని డైన్ హిల్ హోటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హోటళ్లలో కిచెన్ లలో పరిశుభ్రత పాటించడం లేదని తేలితే కఠిన చర్యలు తీసు కుంటామని, హోటల్ యాజమానులు ఆరోగ్యకరమైన ఆహారం అందించాలని మేయర్ సూచించారు. తనిఖీల్లో వండిన ఆహార పదార్థాలను ఫ్రిజ్‌లో ఉంచి మళ్లీ వేడిచేసి విని యోగదారులకు అందిస్తున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. ట్రేడ్ లైసెన్స్, ఫుడ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న హో టళ్లపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. మాంసాహార పదార్థాల కొనుగోలు రసీదులను వెటర్నరీ అధికారులు పరిశీలించి, నిబం ధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. మేయర్ వెంట హెల్త్ అడిషనల్ కమిషనర్ పంకజ, చీఫ్ వెటర్నరీ డాక్టర్ అబ్దుల్ వకీల్, చీఫ్ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

లక్డీకపూల్‌లోని ఓ రెస్టారెంట్‌లో తనిఖీ నిర్వహిస్తున్న మేయర్ విజయలక్ష్మి, అధికారులు

వారి నుంచి నాకు ప్రాణహాని ఉంది..

చంపుతామని బెదిరించి కారు ఎత్తుకెళ్లిపోయారు..

పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు: బాధితుడి ఆవేదన

మెహిదీపట్నం నవంబర్ 13: భూముల రిజిస్ట్రేషన్ పనులు చేసే తనను హత్య కేసు నిందితులు చంపుతామని బెదిరించడమే కాకుండా బెంజ్ కారును లాక్కొని పోయిన ఘటనలో ఫిర్యాదు ఇచ్చి 15 రోజులు అవు తున్నా లంగర్‌హౌస్ పోలీసులు పట్టించుకో వడం లేదని బాధితుడు మీడియాను ఆశ్ర యించాడు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతు న్నాడు. బుధవారం బాధితుడు మహ్మద్ షా ఒవైస్ ఖాన్ తెలిపిన వివరాల ప్రకారం .... నానల్‌నగర్ ఖాదర్‌బాగ్‌లో నివసించే తను వివిధ సబ్‌రిజిస్టార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేష న్‌ల పనులు చేపడుతూ జీవిస్తున్నాను. లంగ ర్‌హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో కరోనా సమ యంలో జరిగిన గోల్కొండ రౌడీషీటర్ మహ్మద్ అతడి మిత్రుడి హత్య కేసులో నిం దితుడైన అహ్మద్ అలీఖాన్ అలియాస్ అషు, తన అనుచరులు ఇబ్రహీం అలీఖాన్, జుబేర్ అలీ ఖాన్, సద్దాంలతో కలిసి గత ఏడాది కాలంగా తనను అక్రమ రిజిస్ట్రేషన్ లు చేయాలని ఒత్తిడి తేవడమే కాక ఇటీవల ఇంటిపైకి వచ్చి తనను చంపుతామని బెదిరి స్తున్నారు. అంతే కాకుండా తన బెంజ్ కారు ను ఎత్తుకెళ్లి పోయారు. దీనిపై లంగర్‌హౌస్ పోలీసులకు అక్టోబర్ 30న సాయంత్రం ఫిర్యాదు చేసి 15 రోజులు అవుతున్నా ఎ లాంటి చర్యలు తీసుకోవడం లేదని బాధితు డు వాపోయాడు. తనకు వారి నుంచి ప్రాణ హాని ఉందని,ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధి కారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవా లని కోరుతున్నాడు.

నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం నవంబర్ 13: విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌న గర్ విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలోని 11 కేవీ ఇలియాస్ రోడ్ ఫీడర్‌లో గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11 కేవీ బజార్‌ఘాట్ ఫీడర్‌లో మధ్యాహ్నం 2 నుంచి సాయం త్రం 5 గంటల వరకు, 11 కేవీ కాలాబంగ్లా ఫీడ ర్‌లో మధ్యాహ్నం 12 నుంచి 1 గంట వరకు, 11 కేవీ గొల్లబస్తీ ఫీడర్, 11 కేవీ ఎల్ఐసీ కాలనీ ఫీడర్, 11 కేవీ జీహెచ్ ఎంసీ పార్కు ఫీడర్, 11 కేవీ అల్లూరి సీతా రామరాజు నగర్ ఫీడర్, 11 కేవీ ఉషోద య కాలనీ ఫీడర్, 11 కేవీ జీవన్ కళ్యాన్‌న గర్ ఫీడర్, 11 కేవీ ఎ-1 హోటల్ ఫీడర్, 11 కేవీ సాయిగార్డెన్ ఫీడర్ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యు త్ సరఫరా ఉండదని మెహి దీపట్నం సీబీడీ ఏడీ తెలిపారు.

ఓటరు నమోదుకు స్పందన కరువు..!

స్పెషల్ క్యాంపెయిన్ ద్వారా తక్కువగా దరఖాస్తులు

అబిడ్స్, నవంబర్ 13: ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, సవరణకు గాను నిర్వహించిన స్పెషల్ కాంపెయి న్‌కు అంతంత మాత్రంగానే స్పందన లభించింది. ఈ నెల 9, 10 తేదీల్లో ఓటర్ల నమోదు, సవరణ, బదిలీ చేసు కునేందుకు గాను బీఎల్ఓలు పోలిం గ్ కేంద్రాల్లో అందుబాటులో ఉండే ఓటరు జాబితాను సిద్ధంగా ఉంచా రు. శని, ఆది వారాల్లో గోషామహల్ నియోజకవర్గ పరిధిలోని 235 పో లింగ్ కేంద్రాల్లో బీఎల్ఓలు అందు బాటులో ఉండి ఓటర్ల నుంచి దరఖా స్తులను స్వీకరించారు. స్పెషల్ క్యాం పెయిన్‌లో భాగంగా ఆయా పోలింగ్ బూత్‌ల్లో ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నాయా, లేవా అని ఓటర్లు చూసుకోవడంతో పాటు ఓటరు జాబి తాలో పేర్లు లేని వారు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ స్పెషల్ క్యాంపెయిన్‌కు పెద్దగా స్పందన లభించకపోగా దర ఖాస్తులు కూడా తక్కు వగానే అందా యి. ఇదిలా ఉండగా ఆన్‌లైన్ ద్వారా కూడా దరఖాస్తులు అందినట్లు అధి కారులు తెలిపారు.

ఓటరు జాబితాలో పేర్లు లేని వారు తమ పేర్లను నమోదు చేసుకు నేందుకు గాను పోలింగ్ కేంద్రాలకు తక్కువ సంఖ్యలో తరలి వచ్చారు. స్పెషల్ క్యాంపెయిన్‌లో భాగంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో బీఎల్ఓలు అందుబాటులో ఉండడంతో పాటు ఓటరు జాబితాను సిద్ధంగా ఉంచ డంతో ఆయా పోలింగ్ కేంద్రాల పరి ధిలోకి వచ్చేవారు ఓటరు జాబితాలో పేర్లను సరిచూసుకుని, పేర్లు లేని వారు ఫారం-6 ద్వారా పేర్లను నమో దు చేసుకునేందుకుగాను దరఖాస్తు చేసుకున్నారు.

కాళోజీ నారాయణ రావు వర్ధంతి

చిక్కడపల్లి, నవంబర్ 13: చిక్కడ పల్లి నగర గ్రంథాయలంలో సంస్థలో బుధవారం కాళోజీ నారాయణరావు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిం చారు. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.పద్మజ కాళోజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. కార్యక్రమంలో లెబ్రరీ గ్రేడ్-2 గ్రంథపాలకురాలు ప్రతిభారెడ్డి, నగర గ్రంథాలయ సంస్థ సిబ్బంది. విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

స్టార్టప్‌ల ఏర్పాటు కోసం సెమినార్

అబిడ్స్, నవంబర్ 13: స్టాన్లీ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో టెజ్ సొల్యూషన్ ద్వారా సెమినార్‌ను బుధవారం నిర్వహించారు. కళాశాల ఆధ్వర్యంలో జరిగిన ఈ సెమినార్‌లో స్టార్టప్‌లుగా మారేందుకుగాను స్టార్టప్ ఇక్యుబేషన్‌ల ప్రాథమిక అంశాలను హైలెట్ చేశారు. ఈ సంద ర్భంగా టెజ్ సొల్యూషన్ ఎండీ డాక్టర్ నందితా సేథి మాట్లాడుతూ.. కన్సల్టింగ్, స్టార్టప్‌లలో రెండు దశాబ్దాలకు పైగా అనుభవం ఉందని, అనేక ప్రముఖ సంస్థల్లో, ప్రఖ్యాత సంస్థలతో ప్యానెల్‌లో పని చేసినట్లు వివరించారు. స్టార్టప్‌లు మారడానికి ఇష్టపడే యువ విద్యార్థులు, అధ్యాపకుల కోసం వ్యవస్థాపకత, స్టార్టప్ ఇంక్యుబేషన్‌ల ప్రాథమిక అంశాలను వివరించారు. స్టాన్లీ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో వి ద్యార్థులు, అధ్యాపకుల కోసం మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయ డం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యప్రసాద్ లంక మాట్లాడుతూ.. విద్యార్థులు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, స్టార్టప్‌లలో వృత్తిని కొనసాగించేలా ప్రోత్సాహం అందుతుందన్నారు.

స్టాన్లీ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన సెమినార్‌లో పాల్గొన్న టెజ్ సొల్యూషన్ ఎండీ నందితా సేథి, ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యప్రసాద్ లంక, తదితరులు

ఈ కార్యక్రమ